# ECHO India and AIIMS, Bibinagar Convene a Roundtable of Health Experts

## ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి కృషి :ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా






**బీబీనగర్; నవంబర్ 9 అక్షరదీక్ష:**

దేశవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ లో ఆరోగ్య వ్యవస్థ బలోపేతంపై బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో బీబీనగర్ ఎయిమ్స్ ఈకో ఇండియా స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి దూరంగా ఉన్న రోగులకు సైతం ఈకో స్వచ్ఛంద సంస్థ సహకారంతో సేవలు అందుతాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ సిబ్బందికి ఇటీవల పురోగతి ఇంట్రిట్ మెంట్ మార్గదర్శాలతో ఉంచడానికి నిరంతర అభ్యాస అవకాశాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈకో ఇండియా డాక్టర్లు నర్సుల తో పాటు అన్ని ఆరోగ్య సంరక్షణ కార్మికులకు సైతం ఆశ వర్కర్ల వంటి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు సరిపోయే భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యదర్శి జిఎస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతం అవసరమని అన్నారు. కోవిడ్ సమయంలో డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా తెరపైకి వచ్చిందన్నారు. మహమ్మారి ఏదైనా దానిని ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాల్సిన పాఠాన్ని మహమ్మారి మనకు అందించింది అని అన్నారు. భవిష్యత్తులో మనపై ప్రభావం చూపే ఆరోగ్య సంరక్షణ అత్యవసర పరిస్థితి అని అన్నారు. డాక్టర్ కుముద్ రాయ్ మాట్లాడుతూ రౌండ్ టేబుల్ ముఖ్య లక్ష్యం వివరించారు. అందరిని కలుపుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకో ఇండియా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్ భల్లా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న వైద్య సవాళ్లు అనేక సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించడానికి ఈకో ఇండియా బీబీనగర్ ఎయిమ్స్ తో సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో రోగుల సంరక్షించేందుకు సహకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు, ఎయిమ్స్ మెడికల్ సూపర్డెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, డాక్టర్ శ్యామల, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సీనియర్ పాలసీ మేకర్స్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలి

• ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



సమావేశంలో మాట్లాడుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, నవంబర్ 9 : ఆరోగ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. గురువారం మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆరోగ్య వ్యవస్థ బలోపేతంపై ఎకో ఇండియా సంస్థతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన హెల్త్‌కేర్ అధికారులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని భాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వైద్య సిబ్బందికి చికిత్సలో కావాల్సిన పురోగతిని మార్గదర్శకాలతో అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎకో ఇండియా సంస్థ సహకారంతో ఎయిమ్స్‌లో టీబీ మానిటరింగ్ హబ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. జీఎస్ నవీన్‌కుమార్, సెక్రటరీ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ కొవిడ్-19 ఫలితంగా డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రక్షణలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కో ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్ మాట్లాడుతూ వినూత్న సాధనాలు, సాంకేతికతతో నిరంతరం నేర్చుకోవడం ద్వారా ఆరోగ్య సంరక్షణ సిబ్బందిని నిమగ్నం చేయడం ముఖ్యమని తెలిపారు. ఎలాంటి అత్యవసర స్థితి ఏర్పడినవారు సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారన్నారు. జి.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, డాక్టర్ కుముద్‌రాయ్, ఛైర్మన్ అండ్ మేనేజింగ్ ట్రస్టీ ఆఫ్ ఎకో ఇండియా, డాక్టర్ సందీప్ బల్లా, పీఆర్ఓ శ్యామల పాల్గొన్నారు.

# ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి కృషి

- బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



మాట్లాడుతున్న వికాస్ భాటియా

బీబీనగర్ : తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి 'ఎకో ఇండియా'తో కలిసి కృషిచేస్తున్నట్లు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. బుధవారం ఎయిమ్స్ వైద్య కళాశాలలో తెలంగాణ, దక్షిణాది ఆరోగ్య నిపుణులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా హెల్త్‌కేర్ వర్క్ ఫోర్స్ సామర్థ్యాలను పెంపొందించేందుకు లాభాపేక్ష లేకుండా ఎకో ఇండియా సంస్థ పనిచేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సంస్థతో కలిసి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎయిమ్స్‌లో నిరంతరం సేవలు అందించేలా చికిత్సల మార్గదర్శకాలు, పురోగతిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సంరక్షణ అధికారులు నవీన్‌కుమార్, శ్రీనివాస్‌రావు, కల్నల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి

బీబీనగర్, న్యూస్‌టుడే: ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆరోగ్య వ్యవస్థ బలోపేతంపై నిర్వహించిన కార్యశాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బీబీనగర్ ఎయిమ్స్ ఈకో ఇండియా స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, ఈకో ఇండియా స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ డాక్టర్ కల్నల్ కౌముదిరాయ్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ సందీప్ బల్ల, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి నవీన్‌కుమార్, ఆస్పత్రి డీన్ రాహుల్ నారంగ్, వైద్యులు పాల్గొన్నారు.